క్లుప్తంగా

గద్దర్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గోదావరిఖని: ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతిని శుక్రవారం రాత్రి నగరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడిత పీడిత దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడి, తన పాట ద్వారా రాష్ట్ర సాధన కోసం నిర్విరామ కృషి చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, రవికుమార్, బాలరాజు, బొమ్మక రాజేశ్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, గట్ల రమేశ్, సాంబమూర్తి, ఆడెపు రవి, ధూళికట్ట సతీశ్, బుచ్చిరెడ్డి, మాలెం మధు, పంజా శ్రీనివాస్, కొటం సతీశ్, దాసరి విజయ్, నజీముద్దీన్, అల్లి శంకర్, బొంతల లచ్చన్న, మీసాల సతీశ్, చొప్పరి శ్రీనివాస్, కనుకుంట్ల అశోక్, దొంతుల కిరణ్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



సన్మానిస్తున్న సీజీఎం చందన్‌కుమార్

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో ఉద్యోగం చేసి విరమణ పొందుతున్న ఉద్యోగులను సీజీఎం చందన్‌కుమార్ శుక్రవారం సన్మానించారు. ప్రాజెక్టు పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందుతున్న అయ్యతో మొక్క నాటించారు. అనంతరం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సామంత, అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కుష్ఠుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి, బుర్హాన్ మియాపేట, ధూళికట్ట, లాలపల్లి గ్రామాల్లో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో కుష్ఠుపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ధూళికట్ట జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బిజిలి సదయ్య, కార్యదర్శులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి



ప్రశంసా పత్రం అందిస్తున్న మిర్యాల రాజిరెడ్డి

రామగిరి: నేత్ర, అవయవదానాలపై ప్రతీఒక్కరు అవగాహన పెంచుకోవాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని సెంటినరికాలనీకి చెందిన మాదారపు కేశవరావు కుమార్తె మమత ఇటీవల మృతి చెందారు. కాగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు మమత కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో వారు మమత నేత్రాలు దానం చేయడానికి అంగీకరించారు. శుక్రవారం మమత సంస్మరణ సభలో ఆమె కుటుంబానికి ప్రశంసా పత్రాన్ని మిర్యాల రాజిరెడ్డి, లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేశ్, కొండ సమ్మయ్య, లయన్స్‌క్లబ్ సభ్యులు కళాధర్‌రెడ్డి సత్యరెడ్డి, మేకల మారుతి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, రాజశేఖర్‌రెడ్డి, ప్రకాశ్, బుడిగె క్రాంతి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



సన్మానిస్తున్న ఉద్యోగులు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియాజ్ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తుండగా పదోన్నతిపై సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు.

ప్రమాదాల నివారణ.. ప్రతీఒక్కరి బాధ్యత



జ్యోతినగర్: బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంవీఐ సంతోష్‌రెడ్డి



మంథని: సన్మానిస్తున్న డిపో మేనేజర్ శ్రావణ్

జ్యోతినగర్: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీఒక్కరి బాధ్యత అని రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.సంతోష్‌రెడ్డి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని ఎంవీఐ కార్యాలయంలో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ర్యాలీలో పాల్గొనే ముందు అందరితో రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. 100 మంది వాహనదారులు పాల్గొన్నారు. మేడిపల్లి సెంటర్ నుంచి గోదావరిఖని మెయిన్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో హెడ్ కానిస్టేబుల్ నజీర్, రఘుపతి, వాహన షోరూం మేనేజర్లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

మంథని: మంథనిలోని బస్సు డిపోలో జాతీయ రోడ్డుభద్రతా మాసోత్సవాల ముగింపు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. స్థానిక సామాజిక వైద్యశాల సూపరింటెండెంట్ డా.రాజశేఖర్ మాట్లాడుతూ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లు జేడీ నాయక్, అశోక్, లక్ష్మణ్‌ను సన్మానించారు. డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఎంజల్ పాల్గొన్నారు.

రోడ్డుభద్రతా మాసోత్సవాలు

గోదావరిఖనిటౌన్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రామగుండం ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు, ఎంవీఐ సంతోష్‌రెడ్డి, ఆర్టీసీ డిపో డీఎం ఎం.నాగభూషణం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, మద్యం తాగి వాహనం నడపొద్దని సూచించారు. అనంతరం ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్లను అభినందించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



పెద్దపల్లిరూరల్: అవగాహన కల్పిస్తున్న షీటీం

పెద్దపల్లిరూరల్: ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని షీటీం సభ్యురాలు స్నేహలత అన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలు 63039 23700 నంబర్‌కు, డయల్ 100కు సమాచారం అందిస్తే తక్షణసాయం అందుతుందని వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

జూలపల్లి: ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్నందున సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్‌ఐ భాస్కర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది సాజిద్, స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

మాజీ మంత్రి పరామర్శ



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

ధర్మారం: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి జిడిగ కిషన్, బీఆర్‌ఎస్ నాయకుడు సుతారి రామయ్య ఇటీవల మరణించారు. కాగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధర్మారం గ్రామానికి చెందిన మోటపల్కుల తిరుపతిని పరామర్శించారు. సింగిల్‌విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మాజీ సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు పుస్కూరి రామారావు, దేవి నళినీకాంత్, మిట్ట తిరుపతి, సాయి దుర్గ తిరుపతి ఉన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



ఎలిగేడు: సమావేశంలో పాల్గొన్న అధికారులు



రామగిరి: మాట్లాడుతున్న ఎంపీడీవో శైలజారాణి

ఎలిగేడు: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వచ్చే వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టేలా ముందస్తు చర్యలపై ఎంపీడీవో భాస్కర్‌రావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని 12 గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా స్పెషల్ డ్రైవ్ ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అంతర్గాం ఎంపీడీవో ఎంఏ అబ్దుల్ రహమాన్ హఠాన్మరణంపై మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు నివాళి అర్పించారు. మిషన్ భగీరథ డీఈ సతీశ్, ఎంపీవో అరిఫ్, గ్రిడ్ ఏఈ సూర్యతేజ, కార్యదర్శులు పాల్గొన్నారు.

చర్యలు చేపట్టాలి

రామగిరి: వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంపీడీవో శైలజారాణి ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏఈ శృతి, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరా తీరును ప్రతీరోజు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించివేయాలన్నారు. ఎంపీవో ఉమేశ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపులను బాగు చేయించాలి

ఓదెల: మండలంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో తిరుపతి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులతో సదస్సు నిర్వహించారు. పనిచేయని చేతిపంపులను గుర్తించి వాటిని బాగు చేయాలన్నారు. తహసీల్దార్ యాకయ్య, ఎంపీవో షబ్బీర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాల్లో వచ్చే వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పంచాయతీ అధికారి ఉప్పు సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. మండల పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. మిషన్ భగీరథ అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మిషన్‌శక్తి పథకంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాల్వశ్రీరాంపూర్: మహిళా శిశు సంక్షేమశాఖ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులకు కేంద్ర మిషన్ పథకంపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత, బాలికల రక్షణ, విద్య, లింగనిర్ధారణ నివారించేందుకు బేటీ బచావో బేటీ పడావో పథకాలపై విద్యార్థులకు వివరించారు. మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, చట్టాలు, ఆపద సమయంలో రక్షణ కోసం చేయాల్సిన టోల్‌ఫ్రీ నంబర్లు, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. మహిళల కోసం పని చేస్తున్న సఖీ(181)సెంటర్ సేవలు, సోషల్ మీడియాపై అవగాహన, లింగ సమానత్వం, బ్యాంకింగ్ ఉపయోగాలపై అవగాహన కల్పించారు. టీర్ల రమేశ్, రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఫైనాన్షియల్ లిటరసీ ఆర్గనైజర్ సంధ్య, ఎఫ్‌ఆర్‌వో స్వర్ణ, కమ్యూనిటీ కమ్యూనిటికేటెడ్ ఎడ్యుకేటర్స్ శ్యామల, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ

ఫెర్టిలైజర్‌సిటీ: తాళం వేసిన ఇంట్లో చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు రూ.15.20 లక్షలు చోరీ చేశారు. ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్ కథనం ప్రకారం.. రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌కు చెందిన ఇనుగంటి రామ్మోహన్‌రావు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి. ఆయన భార్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో గత నెల 26న హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో దాచిన రూ.15.20 లక్షలు చోరీ అయ్యాయని నిర్ధారించుకొని, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• మాదిగ దండోరా అధ్యక్షుడిగా స్వామి

ఓదెల: మండలంలోని మడక గ్రామానికి చెందిన మాదిగ దండోరా అధ్యక్షుడిగా గోషిక స్వామి శుక్రవారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మ్యాకల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి గోషిక నరేశ్, కోశాధికారిగా గోషిక హరికృష్ణ, క్యాషియర్‌గా గోసిక కమల్, ప్రచార కార్యదర్శిగా మ్యాకల కరపాడ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పేరవేన రవి అభినందించారు.

• విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

మంథని: మండలంలోని ఉప్పట్లలో కాసిపేట రాజలింగుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడినట్లు బాధితుడు తెలిపాడు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ షాక్‌కు మృత్యువాత పడింది. ఎద్దు విలువ సుమారు రూ.60వేలు విలువ ఉంటుందని బాధితుడు వాపోయాడు.

• ఓవర్‌లోడ్ లారీలను నియంత్రించాలి

పెద్దపల్లిరూరల్: బూడిద ఓవర్‌లోడ్‌తో పెద్దపల్లి మీదుగా వెళ్తున్న లారీలను నియంత్రించాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. పోలీసు, రవాణాశాఖ అధికారులు దృష్టిసారించాలని డిమాండ్ చేశారు.

• ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన దాసరపు తిరుపతి(48) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుపతి చాకలి వృత్తితో పాటు హమాలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది గుండారం జలాశయం సమీపంలోని ప్రకృతి వనంలో చెట్టుకు ఉరి వేసుకున్నాడు. మృతుడికి భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ పేర్కొన్నారు.

• చికిత్స పొందుతూ కూలీ మృతి

ఎలిగేడు: మద్యానికి అలవాటు పడ్డ కూలీ పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని సుల్తాన్‌పూర్‌లో జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, ఎస్సై సనత్‌కుమార్ కథనం ప్రకారం సుల్తాన్‌పూర్‌కు చెందిన గొస్కి అంజయ్య(29) మద్యానికి బానిసై డబ్బుల కోసం తల్లితో గొడవ పడేవాడు. అంజయ్య కరీంనగర్‌లోని పౌల్ట్రీ ఫామ్‌లో పని చేస్తున్నాడు. జనవరి 29న సొంత గ్రామమైన సుల్తాన్‌పూర్‌కు వచ్చిన అంజయ్య అదేరోజు మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• అనారోగ్యం భరించలేక వృద్ధురాలి బలవన్మరణం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని కిష్టంపేటకు చెందిన ఐరవేని రామక్క(90) అనే వృద్ధురాలు అనారోగ్యం బాధ భరించలేక గురువారం టాయిలెట్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో అవస్థ పడుతున్న రామక్క ఉరివేసుకుని మృతి చెందినట్లు కుమారుడు ఓదెలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మహా ప్రదర్శన విజయవంతం చేయాలి

సుల్తానాబాద్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే వేల గొంతుకలు.. లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, దివ్యాంగుల పునరావాస కేంద్రంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. మహా ప్రదర్శనకు గ్రామాల నుంచి ఇంటికో డప్పుతో తరలిరావాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు క్యాదాసి చంద్రమౌళి, న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్, మండల అధ్యక్షులు కనకం శంకర్, ఆరెపల్లి రాహుల్, కొమ్ము ఓదెలు, బోయిని రంజిత్, కిష్టయ్య, ప్రవీణ్, కొమురయ్య పాల్గొన్నారు.

కోడ్ ఎఫెక్ట్.. జెండాలు, ఫ్లెక్సీల తొలగింపు



పార్టీ జెండాలు తొలగించిన సిబ్బంది

సుల్తానాబాద్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను, జెండాలను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం తొలగించారు. పూసాల రహదారి వెంబడి ఏర్పాటు చేసిన పలు పార్టీల జెండాలు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది ఎన్నికల కోడ్ సందర్భంగా తొలగించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పార్టీల నాయకులు ఎలాంటి రాతలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దని మున్సిపల్ కమిషనర్ నియాజ్ సూచించారు.

సింగరేణి వార్తలు

పర్యావరణ పరిరక్షణపై సమీక్ష సమావేశం



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అన్ని ఏరియాల జీఎంలతో సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం సలహాదారు ఫర్‌గైన్ శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని ఏరియాల జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సీపీపీ జీఎం, ఎస్టేట్ జీఎం, ఎన్విరాన్‌మెంట్ జీఎం, ఫారెస్ట్ జీఎం, అన్ని ఏరియాల ఎస్టేట్ అధికారులతో ఏరియాల్లో జరుగుతున్న అటవీ భూముల మళ్లింపు పర్యావరణ క్లియరెన్స్ సంబంధించిన పనులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. కార్యక్రమంలో ఆర్జీ–1 ఎస్‌వోటూ జీఎం గోపాల్ సింగ్, డీజీఎం ఆంజనేయప్రసాద్, ఎస్టేట్ జీఎం గోపాల్‌సింగ్, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయ ప్రసాద్, ఎస్టేట్ డీజీఎం కుమారస్వామి, ఫారెస్ట్ డీజీఎం కర్ణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



ఉమేశ్‌ను సన్మానిస్తున్న అధికారులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని సెక్యూరిటీ విభాగంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జూటేష్ ఉమేశ్‌ను శుక్రవారం సన్మానించారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉమేశ్‌ను ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్ సన్మానించారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోషం, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, నాయకులు మహంకాళిస్వామి, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయప్రసాద్, డీజీఎం ఎస్టేట్స్ కుమారస్వామి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



జ్యోతినగర్: పూజలు చేస్తున్న మహిళలు



కాల్వశ్రీరాంపూర్: కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

జ్యోతినగర్: శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని చిలుకలయ్య దేవాలయంలో ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు గంప మల్లేశం, అధ్యక్షులు రావికంటి అంజయ్య, రావికంటి హరీశ్, గౌరిశెట్టి శ్రీనివాస్, రావికంటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారికి అభిషేకాలు, హోమం, ఒడిబియ్యం పోశారు. వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు నిట్టూరి అంబరీశ్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి మహేశ్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

3న ఆలయంలో వసంత పంచమి పూజలు



మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ రాంచందర్

యైటింక్లయిన్‌కాలనీ: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 3న రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొండిల్ల రాంచందర్ తెలిపారు. ఆలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు అరవిందాచార్యులతో కలిసి మాట్లాడారు. సోమవారం ఉదయం 6గంటకు లక్ష్మీనరసింహస్వామి, సరస్వతి మాతకు ఫల పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాచండీ హోమం, వెయ్యి మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించనున్నట్లు వివరించారు. కొమ్ము గట్టయ్య, బండ రమేశ్‌రెడ్డి, నాగరాజు, మల్లేశ్, బుచ్చయ్య, హనుమంతు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సంపత్

పెద్దపల్లిరూరల్: ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయంపై దాతల పేర్లను ధ్వంసం చేసిన ఘటనను పక్కదారి పట్టించేందుకు ఎమ్మెల్యేపై, తమపై నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ బూతగడ్డ సంపత్ అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయంపై రాసిన దాతల పేర్లను ధ్వంసం చేసిన వారిపై ఫిర్యాదు చేయాల్సింది పోయి.. అనవసరంగా ఎమ్మెల్యేపై నిందారోపణలు చేస్తున్నారని సంపత్ అసహనం వ్యక్తం చేశారు. నాయకులు శ్రీనివాస్, సాగర్, భీమరాజు, లక్ష్మీనారాయణ, రాయమల్లు, గణేశ్, మల్లేశ్, శంకర్, సంతోష్, సతీశ్, కొమురయ్య ఉన్నారు.

బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన

జూలపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బేటీ బచావో, బేటీ పడావోకు సంబంధించిన పథకాలపై పెద్దపల్లి మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అరుణ శుక్రవారం అవగాహన కల్పించారు. సఖీ సేవల గురించి వివరించారు. ఆడపిల్లలపై వివక్ష చూపొద్దని, బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, సీహెచ్‌వో కలీమొద్దీన్, హెచ్‌వీ వసంత, ఏఎన్‌ఎంలు లక్ష్మి, రుక్మిణి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఖరారు చేసుకున్నారు. మండలంలోని రాఘవాపూర్ రైతువేదికలో సమావేశమై సమస్యలపై చర్చించారు. సంఘం అధ్యక్షుడిగా దేవరనేని నిశాంత్‌రావు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీలత, కోశాధికారిగా శరత్‌బాబు, ఉపాధ్యక్షులుగా శైలజ, సంయుక్త కార్యదర్శిగా రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ఫయాజ్ శుభాకాంక్షలు తెలిపారు.